నవభూమి
www.navabhoomi.in
5 | విజయవాడ
సోమవారం
04 । ఆగస్టు,2025

## బాబు ష్యూరి టి మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్



**అనంతపురం ఆగస్టు 03 నవభూమి :**పెనుకొండ పట్టణంలోని దర్గా సర్కిల్ నందు బాబు షూరిటి,మోసం గ్యారెంటీ, కార్యక్రమం మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు.,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మాజీ మంత్రి పాల్గొని చంద్రబాబు నాయుడు చేసిన మోసాల గురించి ఇంటింటికి వెళ్లి గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన మేనిఫెస్టో గురించి వివరించారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలను పూర్తిగా నెరవేర్చలేదన్నారు. గతంలో ఎన్నికల ముందు సూపర్ సిక్స్ తో పాటు 143 హామీలు ఇచ్చారని ఏ ఒక్క వాగ్దానానికి చంద్రబాబు కట్టుబడలేదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసిన మోసాల పోస్టర్లను శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ వైసిపి ఇన్చార్జ్ ఉషశ్రీ చరణ్ ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో పెనుకొండ పట్టణ మండల వైఎస్సార్సీపీ పార్టీ కన్వీనర్లు నరసింహ,సుధాకరరెడ్డి, మాజీ కన్వీనర్లు నాగులూర్ బాబు,శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి, క్రిష్ణరెడ్డి ,కౌన్సిలర్స్ తయూబ్,సద్దాం,శేషాద్రి, వైస్ చైర్మన్ సునీల్ ,జయశంకర్ రెడ్డి, పట్టణ ముఖ్య నాయకులు,కొండల రాయుడు, కిరణ్,యాసిన్,బోయ బాబు,శ్రీరాములు, గణేష్, కిష్టప్ప,రాము,శంకరెడ్డి,నాయుడు, ఇర్షాద్, బండ షెక్షా, ఇస్మాయిల్,శామీర్,ఖాజపీర్,రియాజ్,అయాజ్,వెంకటేష్, చండ నాయక్,ఇస్లాపురం ఆంజనేయులు, ఎంపీటీసీ మురళి,మంగాపురం సందీప్,మురళి,ప్రవీణ్, లలిత్,గోవింద్,రంగారెడ్డి, గంగన్న, విష్ణురెడ్డి,రాజశేఖర్ రెడ్డి, మండల నాయకులు గోపాలరెడ్డి,చెన్నకేశవ,కురుబ ఆంజనేయులు, ఎంపీటీసీ నారాయణ స్వామి,అంజిన రెడ్డి ,మునిమడుగు కిష్టప్ప, శేఖరప్ప, రాంపుర మ్ నారాయణ, పిట్టా బాబు, బొగ్గు నరసింహులు అమర్,ప్రభాకర్ గుప్త,రంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు,

## దెందులూరు బిఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో స్నేహితుల దినోత్సవం



**దెందులూరు ఆగస్టు 3 నవభూమి :** మండల కేంద్రమైన దెందులూరు నర్సింగ్ కాలేజీలో స్నేహితుల దినోత్సవం వేడుకలు కరాస్పెండెంట్ సుగి శెట్టి నూకరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయని ఉపాధ్యాయులు తెలిపారు.ఒకరినొకరు అభినందించుకుంటూ స్నేహితుల బంధాన్ని సూచించే పథకాన్ని ధరించి , మిఠాయిలు పంచుకుని ఒకరికొకరు స్నేహితుల యొక్క గత స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనంద డోలికల్లో తేలియాడారు. సీనియర్ జూనియర్ అన్న తేడా లేకుండా కాలేజీలో విద్యార్థిని విద్యార్థులు ఫ్రెండ్షిప్ శుభాకాంక్షలు తెలుపుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు

## వ్యులవ్ రీడింగ్‌పై అవగాహన





**అనంతపురం ఆగస్టు 03 నవభూమి :**జాయింట్ కలెక్టర్, జిల్లా గ్రంథాలయ ఇంచార్జ్ శివ నారాయణ శర్మ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. రమా జిల్లా గ్రంథాలయ సంస్థ అనంతపురం వారి అధ్వర్యంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురం నందు 3-08-25 న ఆదివారం ఉదయం 10 గంటలకు " వ్యులవ్ రీడింగ్అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా . రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు హాజరయ్యారు.ఇందులో భాగంగా ' జనరల్ నాలెడ్జ్ క్విశ్చన్లపై అవగాహన చేయడం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయడం విద్యార్థినీ విద్యార్థులకు పుస్తక పఠనం చేయించి, కథలు చెప్పించి పుస్తక విశ్లేషణ చేసి వీరిలో జ్ఞాపకశక్తిని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగపడినది.ఈ కార్యక్రమంలో ఉప గ్రంథాలయాధికారి పి.కమన్న అసిస్టెంట్ లైబ్రరీయన్ డి. గోవిందు గ్రంథాలయ అధికారి, హేమమాలిని ముత్యాలమ్మ , మొదలగు వారు పాల్గొన్నారు.

## రైతుల ఆశలు నెరవేర్చక లేకపోయారు:చంద్రబాబు

### కార్యక్రమంపై కాంగ్రెస్ విమర్శలు

### జిల్లా అధ్యక్షులు సైదా



**పొదిలి, ఆగస్టు 3 (నవభూమి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకంపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు చేసింది. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, ఏపీసీసీ అధికార ప్రతినిధి షేక్ సైదా మాట్లాడుతూ, ఈ కార్యక్రమం రైతు సుఖీభవ కాదు, రైతు శోకోభవగా మారిందని ఎద్దేవా చేశారు.పొదిలిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రైతులకు భరోసా కల్పించాల్సిన కార్యక్రమాన్ని చౌకగా నిర్వహించిన రంగస్థలం సినిమా సెట్టింగ్ లా చేసి బహిరంగ సభ ముగించారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 76 లక్షల మందికి వాగ్దానం చేసినా కేవలం 46 లక్షల మంది రైతులకు మాత్రమే నిధులు జమ చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. ప్రకాశం జిల్లాలో 5 లక్షల మంది పైగా చిన్న, సన్నకారు రైతులు ఉన్నా కేవలం 2.65 లక్షల మందికి మాత్రమే భరోసా నిధులు అందించారన్న ఆరోపణలు చేశారు.పొగాకు, మిర్చి రైతులకు గిట్టుబాటు ధరలు లేక ఆందోళన చెందుతున్న నేపథ్యంలో చంద్రబాబు వారు ఆ సమస్యలను ప్రస్తావించకపోవడం దారుణమన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన మార్కాపురం జిల్లా ఏర్పాటు, వెలుగొండ ప్రాజెక్టు భూ నిర్వాసితుల పునరావాసం వంటి అంశాలపై స్పష్టత ఇవ్వకపోవడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుబట్టారు."చంద్రబాబుకు రైతుల సమస్యలపై అంతరార్థం లేదని, ఇచ్చిన మాటలకు విలువ లేకుండా వ్యవహరిస్తున్నారు. ఎప్పుడైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అకాలవర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయి" అని షేక్ సైదా వ్యాఖ్యానించారు.

## పేరలి గ్రామం పేరలమ్మ గుడి దగ్గర తుమ్మలపల్లి బ్రాంచ్ కాలువ తక్షణమే మరమ్మతులు చేయాలి

**బాపట్ల - నవభూమి :** బాపట్ల కర్లపాలెం మండలం పేరలి గ్రామం పేరలమ్మ గుడి దగ్గర తుమ్మలపల్లి బ్రాంచ్ కాలువను పరిశీలించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు . బాపట నియోజకవర్గం కర్లపాలెం మండలం పేరలి గ్రామం పేరలమ్మ గుడి దగ్గర తుమ్మలపల్లి బ్రాంచ్ కాలువ గండి పడిందని స్థానికులు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కి తెలియజేయగా కాలవ వద్దకు వెళ్లి పరిశీలించి తక్షణమే మరమత్తులు చేయాలని అధికారులకు నీటి సంఘాల వారికి ఎమ్మెల్యే ఆదేశించారు.



### మీరు చూపిస్తున్న అభిమానం ప్రేమ

# తాను ఎప్పటికీ మర్చిపోలేను

- కొప్పాకలో సర్పంచ్ పి భాస్కర్ దీక్షిత్ ఆధ్వర్యంలో చింతమనేనికి భారీ స్వాగతం
- సుపరిపాలనపై తొలి అడుగుకు కొప్పాక గ్రామస్తులు బ్రహ్మరథం



**దెందులూరు ఆగస్టు 3 నవభూమి :** తనపై ఇంత నమ్మకం ఉంచమంటే తనకు మీ గ్రామాలు అటే చాలా అభిమానం ప్రేమ అనిఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని మా టిడిపి కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఆదివారం సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలం కొప్పాక గ్రామంలో గ్రామ సర్పంచ్ పి భాస్కర్ దీక్షిత్ ఆధ్వర్యంలో గ్రామంలో చింతమనేని ప్రభాకర్ కొప్పాక గ్రామ సర్పంచ్ పి భాస్కర దీక్షిత్, మండల టిడిపి అధ్యక్షులు ఈదుపుగంటి అనిల్ లతో కలిసి ఇంటింటికి తిరిగి నూతన కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరమైన సందర్భంగా చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు గిరిడి అచ్చిబాబు, క్లస్టర్ ఇంచార్జ్ అయినాల వెంకటనారా యణ ,టిడిపి నాయకులు జంగం రంగారావు , జిజ్జువరపు జయమేష్, మానికొండ ఆశీర్వాదం ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కొప్పాక లో ఎన్నింటికి పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు . నందమూరి తారకరా మారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంతో పాటు పలువురు జాతీయ నాయకుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు సింగవరం గ్రామంలోనూ సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మోటార్ సైకిల్ పై గ్రామాలలో పర్యటించారు. పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం





**దెందులూరు, ఆగస్టు 3 నవభూమి :** "సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పెదవేగి మండలంలోని బి.సింగవరం, అంకన్న గూడెం, కొప్పాక గ్రామాల్లో పర్యటించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ ..అంకన్న గూడెంలో స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆవిష్కరించి గజమాల వేసి ఘన నివాళు లర్పించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గ్రామాల్లో పర్యటిస్తూ కొత్తగా మంజూరైన స్పౌజ్ ఫించన్లు ను లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి అందించడంతోపాటు ఆపదలో ఆపన్న హస్తము అందిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను సైతం ఇంటింటికి వెళ్లి అందజేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ తమ గ్రామానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ కి వాడవాడలా ప్రజలు ఎంతో అభిమానాన్ని చూపుతూ పూలమాలలతో, మహిళల మంగళ హారతులతో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు.గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పాలనను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ స్వయంగా ప్రజలకు అందించారు. అదేవిధంగా ప్రజలకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే అంశాన్ని కూడా తెలుసుకుంటూ వాటిని నమోదు చేసుకుంటూ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను సైతం జారీ చేశారు. మాజీ ఎంపీపీ దేవరపల్లి బక్కయ్య, దేవరపల్లి ఆదాం, సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బుజ్జి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు

### నెల్లూరు జిల్లా ప్రజలందరికీ అందుబాటులో

# 'సింహపురి ఆయుర్వేద మందులషాపు'

- నెల్లూరు నగరంలో నూతన సింహపూరి ఆయుర్వేద మందుల షాపు ప్రారంభం
- ఆయుర్వేద మందులషాపును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి
- సింహపురి ఆయుర్వేద మందుల షాపు అధినేత రత్నం



**నెల్లూరు,ఆగస్టు 3,(నవభూమి)::**నెల్లూరు జిల్లా ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నూతన సింహపురి ఆయుర్వేద మందుల షాప్ ని ప్రారంభించడం జరిగిందని.. ప్రజలందరూ సింహపురి ఆయుర్వేద మందుల షాపును సద్వినియోగం చేసుకోవాలని సింహపురి ఆయుర్వేద మందుల షాపు రత్నం కోరారు.నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన సింహపురి ఆయుర్వేద మందుల షాపు ప్రారంభానికి సింహపురి ఆయుర్వేద మందుల షాపు అధినేత రత్నం,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని.. ఆదివారం అట్టహాసంగా సింహపురి ఆయుర్వేద మందుల షాప్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సింహపురి ఆయుర్వేద మందుల షాపు రత్నం మాట్లాడుతూ తను జండూ ఫార్మసీ కంపెనీలో పనిచేస్తూ.. పదవి విరమణ చేయడం జరిగిందన్నారు.తన అనుభవాన్ని ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన ఆయుర్వేదిక్ మందులు అందించాలని ఉద్దేశంతో సింహపురి ఆయుర్వేద మందులను హోల్సేల్ షాప్ ని గతంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో నెల్లూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా సింహపురి ఆయుర్వేద మందుల షాపుని ప్రారంభించామన్నారు.ఈ ఆయుర్వేద మందుల షాపులో డాక్టర్ టిపి నాయుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ.. రోగులను పరీక్షించి వారికి అవసరమైన ఆయుర్వేదిక్ మెడిసిన్స్ లను సిఫారసు చేయడం జరుగుతుందన్నారు.డాక్టర్ టిపి నాయుడు ఆయుర్వేదిక్ వైద్య సేవలను సింహపురి ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.నూతనంగా ప్రారంభించబడిన సింహపురి ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ నందు అన్ని రకాల ఆయుర్వేద మెడిసిన్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.ఆంగ్లో మెడిసిన్స్ కంటే ఆయుర్వేదిక్ మెడిసిన్స్ జీవన ప్రమాణాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందనీ,సింహపురి ప్రజలు సింహపురి ఆయుర్వేదిక్ మెడికల్ స్టోర్ ను సందర్శించి.. ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింహపురి ఆయుర్వేద మందుల షాపు సిబ్బంది,బంధుమిత్రులు పాల్గొన్నారు.

### ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రెసిడెంట్‌లు,డైరెక్టర్‌లు

# ప్రమాణ స్వీకారంలో వేగేశన

**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలం పేరలి గ్రామాలలోని చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రెసిడెంట్ లు,డైరెక్టర్ లు ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మరాజు. కర్లపాలెం మండలం పేరలి గ్రామాలలోని చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ప్రెసిడెంట్ లు,డైరెక్టర్ లు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. చింతాయపాలెం కో అపరేటివ్ సొసైటీలో 600 మంది సభ్యులు ఉండగా 6375 మంది రైతులు లోన్లు ద్వారాలబ్దిపొందుతున్నారు. చింతాయపాలెం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా మద్దిబోయిన తిరుపతయ్య, డైరెక్టర్లు గా కోసనా రామయ్య,మార్పు పద్మారావు చేత ప్రమాణంను శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు చేయించారు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, రైతు సంఘం ఉపాధ్యక్షులు పమిడి భాస్కరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, మాడా శ్రీనివాసరావు,కోమట్ల కృష్ణ చలపతిరెడ్డి, బీజేపీ నాయకులు షేక్ బాష,జనసేన పార్టీ నాయకులు చిలకల సురేంద్ర,ముదునూరి రామరాజు,కట్టా సుజాత,సయ్యద్ రఫి,పఠాన్ అహ్మద్ బాష,కరిముల్లాఖాన్,ప్రకాశరావు, మునిపల్లే చిన్న,మేకల యిర్మీయా తదితరులు పాల్గొన్నారు.



## పదవీ విరమణ పొందిన వెన్నెలకంటి వేణుగోపాలరావుకు ఘనసన్మానం





**నెల్లూరు,ఆగస్టు 3,(నవభూమి):**35 సంవత్సరాలుగా జనవనరుల శాఖలో వివిధ హోదాలలో వెన్నెలకంటి వేణుగోపాలరావు విధులు నిర్వహించి.. వెన్నెలకంటి వేణుగోపాలరావు పదవి విరమణ చేసిన సందర్భంగా నెల్లూరు నగరంలోని కృష్ణసాయి కన్వెన్షన్ హాల్లో పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సన్మాన మహోత్సవ కార్యక్రమానికి పలువురు ఉద్యోగస్తులు,విశ్రాంతి ఉద్యోగస్తులు,బంధుమిత్రులు పాల్గొని.. ఉద్యోగ పదవీ విరమణ చేసిన వెన్నెలకంటి వేణుగోపాలరావుకు పూలమాలలు, పుష్పగుచ్చాలు అందజేసి.. శాలువాలతో ఘనంగా సత్కరించి.. వీడ్కోలు పలికారు.35 సంవత్సరాలుగా జనవనరుల శాఖలో వివిధ హోదాలలో వెన్నెలకంటి వేణుగోపాలరావు విధులు నిర్వహించి.. ఆశాఖలకే ఆయన మంచి పేరు తీసుకుని వచ్చారని పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన వెన్నెలకంటి వేణుగోపాలరావు మాట్లాడుతూ తన విధి నిర్వహణలో సహకరించిన అధికారులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే తన ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి పాల్గొని.. తనకు వీడ్కోలు పలికిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జనవనరుల శాఖ ఉద్యోగస్తులు, బంధుమిత్రులు,విశ్రాంతి ఉద్యోగస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చడంలో చంద్రబాబు వైఫల్యం

### రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

### మాజీ మంత్రి శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్





**అనంతపురం ఆగస్టు 03 నవభూమి :**పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలంలో చాలుకూరు , కేతగాని చెరువు పంచాయి తీలలో ఆదివారం "బాబు షూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీ సత్య సాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసిన మోసాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ గడపగడపకూ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ముఖ్యంగా చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలు గడిచినా ఇప్పటివరకు ఒక్క హామీను కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని నాలుగు మార్లు ప్రజలకు ఎన్నో హామీలు ఇస్తూ మోసం చేస్తున్నారు. 2024లో చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీల తోపాటు 143 హామీలను మేనిఫెస్టోలో పొందుపరిచారు. ఏ ఒక్క హామీని చంద్రబాబు నెరవేర్చలేదని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు.ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ప్రజా ప్రతినిధులు, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మరియు చాలుకూరు, కేతగాని చెరువు పంచాయితీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు

**బాపట్ల - నవభూమి :** అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీస్ రావు అన్నారు. గతవారం బాపట్ల జిల్లా పివి పాలెం మండలం పిట్టువారి పాలెం గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదానికి గురైన ఏట్రా బాలారెడ్డి , కోటేశ్వరమ్మ కుటుంబాలకి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల జిల్లా నుంచి తాత్కాలిక గుడారానికి తార్పల్లిని పట్టాను అందించారు.బాపట్ల వాసి అయినా బొంత సామిల్ త్యాగరాజ్ వారి సహకారంతో నిత్యావసర సరుకులను, బట్టలను, వంట సామాగ్రిని పోలీసు రావు చేతుల మీదగా అందించటమైనది. ఈ కార్యక్రమంలో పీవీ పాలెం రెడ్ క్రాస్ సభ్యులు కె .సోమరాజు, డి దుర్గాప్రసాద్. ఐ. కరుణాసాగర్. పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
6 విజయవాడ సోమవారం 04 ఆగస్టు,2025



## విద్యార్థులందరూ కష్టపడి చదివి..ఉన్నత స్థాయికి ఎదగాలి

నెల్లూరు,ఆగస్టు 3,(నవభూమి): :సమయం చాలా విలువైందని.. సమయాన్ని వృధా చేయకుండా విద్యార్థులందరూ కష్టపడి చదివి.. ఉన్నత స్థాయికి ఎదిగి అని సాయి విద్యానికేతన్ కళాశాలల చైర్మన్ వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు.సాయి విద్యానికేతన్ జూనియర్ కళాశాలల నెల్లూరు,గూడూరు, పొదలకూరు బ్రాంచ్ ల ఇంటర్మీడియట్ ఫస్టియర్, సెకండియర్ ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నెల్లూరు నగరంలోని సబూరి గార్డెన్ ఇన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోమిట్ల సత్యనారాయణ,సాయి విద్యానికేతన్ జూనియర్ కళాశాలల చైర్మన్ వెంకటేశ్వర్లు,డైరెక్టర్లు టి నరేంద్ర,టి వెంకటేశ్వర్లు, ఎం వెంకట్ లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు విద్యార్థినులు పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.సాయి విద్యానికేతన్ జూనియర్ కళాశాలల ఫ్రెషర్స్ డే సందర్భంగా విద్యార్థినులు చేసిన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా సాయి విద్యానికేతన్ జూనియర్ కళాశాలల చైర్మన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాయి విద్యానికేతన్ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి పెట్టి... ప్రతి విద్యార్థిని మంచి మార్కులు సాధించాలని లక్ష్యంతో కృషి చేస్తున్న అధ్యాపకులు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే ప్రతి విద్యార్థిని కష్టపడి.. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే విధంగా ఉన్నత స్థాయికి ఎదిగి.. సాయి విద్యానికేతన్ కళాశాలలకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.ఈ కార్యక్రమంలో సాయి విద్యానికేతన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు నరసింహారెడ్డి,వరలక్ష్మి,కార్యనిర్వాహకులు మల్లికార్జున రావు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,సీనియర్,జూనియర్ విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలి

### కాంగ్రెస్ నేత బి.ఆర్.గౌస్



ఒంగోలు, ఆగస్టు 3 (నవభూమి): మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని వెంటనే తిరిగి అదే ప్రదేశంలో ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బి.ఆర్. గౌస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గడిచిన మార్చి నెలలో ఎటువంటి సమాచారం లేకుండానే, ఒంగోలు రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని మున్సిపల్ అధికారులు అర్ధరాత్రి తొలగించడం తీవ్ర విమర్శలకు దారితీసిందని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో దీనిని తీవ్రంగా వ్యతిరేకించిన కాంగ్రెస్ నాయకులు నిర్వహించిన నిరసనల నేపథ్యంలో, మున్సిపల్ కమిషనర్ విగ్రహం స్థానంలోనే కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గౌస్ వెల్లడించారు. అయితే, ఇప్పటివరకు ఆ హామీ అమలవ్వకపోవడం విచారకరమని అన్నారు.రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఈ నెల 20వ తేదీలోపు విగ్రహాన్ని తిరిగి నెలకొల్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే, అదే తేదీన ఒంగోలు మున్సిపల్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాకు దిగుతామని గౌస్ స్పష్టం చేశారు.ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. విగ్రహం తిరిగి ఏర్పాటు చేయడం ప్రభుత్వ బాధ్యత. లేకపోతే గళమెత్తే సమయం వచ్చింది," అని బి.ఆర్. గౌస్ హెచ్చరించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల స్నేహితుల దినోత్సవ వేడుకలు

### ఏఆర్‌డిజికె స్కూలులో ఘనంగా పూర్వ విద్యార్థుల స్నేహితుల దినోత్సవ వేడుకలు




దెందులూరు, ఆగస్టు 3 నవభూమి :ఏలూరు స్థానిక ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య మున్సిపల్ కొన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థులు స్నేహితుల దినోత్సవ శుభ సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి గొంతిన రామకృష్ణ మాట్లాడుతూ ఉన్నమట్ల కాంతి జయ కుమార్ ఇదే స్కూల్లో ఉన్నత ప్రమాణాలతో విద్యను అభ్యసించి ఇదే స్కూల్లో ఉపాధ్యాయులుగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఈ సంవత్సరం నుండి ప్రధాన ఉపాధ్యాయులుగా పదోన్నత పొంది అందరికీ ఆదర్శప్రాయం నిలిచారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి ఎం డి హుస్సేన్ మాట్లాడుతూ ఈరోజు స్నేహానికి ప్రతికగా జిల్లా నలుమూలల నుండి స్కూలు ఆవరణనికి విచ్చేసిన ఆత్మీయ స్నేహితులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంలో వి.కాంతి జయ కుమార్ మాట్లాడుతూ ఇదేవిధంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడానికి పూర్వ విద్యార్థుల సంఘం సభ్యులు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వి.కాంతి జయకుమార్,మేతర అజయ్ బాబు,నీలం సాయి గోపాల్,ఎం.డి హుస్సేన్,గొంతిన రామకృష్ణ,కె.రాజేష్ వారి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన 'విబిఆర్'



నెల్లూరు,ఆగస్టు 3,(నవభూమి) :: నెల్లూరు నగరంలోని హరినాథ్ పురం ఏడవ వీధిలో నుంచి హైవే రోడ్డుకు వెళ్లే దగ్గర నూతన వి ఆర్ గ్రాండ్ నూతన విఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పాల్గొని.. విఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అధినేత బుట్టి వంశీధర్ రెడ్డి, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా వి ఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు నగరంలో భోజన ప్రియుల కోసం నూతన విఆర్ ఫ్యామిలి రెస్టారెంట్ ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలందరూ కుటుంబ సమేతంగా విఆర్ గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ కు విచ్చేసి.. ఆదరించాలని కోరారు.ఇటువంటి మరెన్నో రెస్టారెంట్లు ప్రారంభించాలని ఆకాంక్షించారు.రెస్టారెంట్ అధినేత బుట్టి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ మా శ్రేయోభిలాషి,అత్యంత ఆప్తులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి చేతుల మీదుగా విఆర్ ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. రుచికరమైన అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ ఐటమ్స్ అని అందుబాటులో ఉన్నాయని.. ప్రజలందరూ రెస్టారెంట్ కు విచ్చేసి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ సిబ్బంది,బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

అనంతపురం ఆగస్టు 03 నవభూమి :అనంతపురం నగరానికి చెందిన బుల్లె శివబాల కుమారుడు అభితేజ్ వివాహానికి రాప్తాడు మాజీ ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే కనగానపల్లి మండలం తగరకుంట గ్రామానికి చెందిన వెంకటరెడ్డి కుమార్తె సింధు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చంద్రబాబు చేసిన మోసాలపై ప్రజలకు వివరిస్తున్నాం

- పరిటాల సునీతకు రాజకీయ బిక్ష పెట్టింది మద్దెలచెరువు సూర్యనారాయణ రెడ్డి
- పరిటాల కుటుంబం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారు
- ఎవరు మీ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తి లేదు
- వైకాపా నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



అనంతపురం ఆగస్టు 03 నవభూమి బ్యూరో :చంద్రబాబు నాయుడు చేసిన మోసాలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గాల్లో ప్రతి మండలంలోని పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో చంద్రబాబు నాయుడు చేసిన మోసాలపై ప్రజలకు తెలియజేస్తున్నాం. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 14 నెలలు పూర్తయిన ఏ ఒక్క హామీని పూర్తిగా నెరవేర్చలేదని వైకాపా నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విమర్శించారు. ఆదివారం అనంతపురం నగరంలోని రెండవ రోడ్డులో వైసిపి నేత రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే వైకాపా నేత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు చేసిన మోసాలపై వైఎస్సార్‌సిపి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ 'బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ' కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ఇటీవల రాప్తాడు నియోజకవర్గం కార్యక్రమం వేలాదిమంది ప్రజల సమక్షంలో చేపట్టాం. పరిటాల సునీత 2024లో ఎమ్మెల్యే అయిన తర్వాత హత్యలు, దాడులు, అక్రమ కేసులకు గురైన కుటుంబాల బాధితులు తరలివచ్చారు. రాప్తాడు నియోజకవర్గంలో రోజుకు పదిమంది చొప్పున చట్టపరంగా, భౌతికంగా పరిటాల సునీత ఇబ్బందులకు గురి చేస్తోంది. రాప్తాడు నియోవజకర్గంలో నువ్వు చేపట్టిన హంద్రీనీవా కాలువ కాంక్రీట్ పనులతో 2 లక్షల ఎకరాలకు పైగా భూములు బీడుభూములుగా మారబోతున్నాయ్యి. దాదాపు 40-50 వేల రైతు కుటుంబాలను నేల కూల్చుతున్నావు. నీభర్త శత్రువులతో ఫ్యాక్షన్ చేసి ఉండొచ్చుకాని నువ్వు మాత్రం తడిగుడ్డ అవసరం లేకుండా గొంతులు కోస్తున్నావు. నీ భర్తను చూసికాదు నిన్ను చూసి మీ పార్టీవాళ్లు, మీ కులస్తులు, ప్రజలు భయపడుతున్నారు. నువ్వు పక్కన కూర్చుని భుజంపై చేయి వేశావో...వారి పని అయిపోనట్లే. 'పరిటాల సునిత ష్యూరిటీ మోసం గ్యారంటీ' అంటున్నారు. చంద్రబాబుకు మించిపోయే స్థాయికి ఎదిగావు. నీ భర్తకు అంత కెపాసిటీ లేకపోయింది. మీ పార్టీలో నువ్వు అంటే పడనివాళ్లే ఎక్కువగా ఉన్నారు. నిన్ను చూసి నీ భర్త పదిరెట్లు మేలని వారు పొగుడుతున్నారు.నీభర్త పేరు చెబితేనే భయపడతామని చెబుతున్నావు...1998%-%99లో నీ భర్త ఏరోజైనా రాత్రిపూట నిద్రపోయాడా? ఎవరిని కలవరించుకుంటూ భయపడేవాడో నీకు తెలుసు. అరవిందనగర్‌లో మా ఇంటికి వంద అడుగుల దూరంలోనే నీ భర్త ఇల్లు కట్టాడు. నీ భర్తపై యుద్ధం చేసి 30 నెలలు నేను జైలు జీవితం గడిపా. నా తండ్రి అదే ఇంట్లోనే కాపురం ఉండేవాడు. నీ నీ భర్త పరిటాల రవీంద్ర చనిపోయిన తర్వాత ఆ ఇంటినుంచి పక్కకు పోయాం. మీరు ఏమో భర్త గురించి గొప్పగా చెప్పుకుంటున్నావు. ఆయన తమ్ముడిని పోలీసులు చంపితే తోపుదుర్తి రాంభూపాల్‌రెడ్డి వద్దకు వెళ్లి...'పెద్దాయనా నేను గొర్లు కాసుకునేవాడని. నేను 5వ తరగతి వరకే చదువుకున్నా. నాకు ఏరాజకీయం కాబట్టదు. నన్ను వదిలిపెట్టమని మద్దెలచెరువు నారాయణరెడ్డికి చెప్పు' అని బతిమాలాడు. ఇదీ మీ ఆయన చరిత్ర.మీ ఆయన మంత్రిగా ఉండి అధికారంలో ఉన్నప్పుడు ఆర్‌ఓసీ అనే ప్రైవేట్ క్రిమినల్ సంస్థను ఏర్పాటు చేసుకుని ఊచకోత కోయించాడు. ఆ సంస్థ దౌర్జన్యంగా డబ్బులు వసూళు చేసి మీకిచ్చింది. నీ భర్త ప్రభుత్వాన్ని, పోలీసులను అడ్డుపెట్టుకుని రాజకీయం చేశారు.రాయలసీమలో ఏ ఫ్యాక్షనిస్టు ఇంత దిగజారి రాజకీయం చేయలేదు. మీ భర్తను చంపిన మద్దెలచెరువు సూరి మద్దతుతో నీవు ఎమ్మెల్యేగా గెలిచారు2009 తర్వాత నీ రాజకీయం మద్దెలచెరువు సూరి పెట్టిన భిక్ష. 2009 ఎన్నికలకు ముందు సూరి వద్దకు నీ బంధువులను పంపలేదా? మీ ఆయన హత్య కేసు ముద్దాయిలతో నువ్వు సయోధ్య కుదుర్చుకోలేదా? మద్దెలచెరువు సూరి శిష్యుడు శివలింగకు నీ తమ్ముడు బాలాజీ 5 లక్షల రూపాయలు ఇచ్చి ఇండిపెండెంట్‌గా పోటీ చేయించలేదా?. మరో శిష్యుడు భానును ఉపయోగించుకోలేదా? ఇదీ మీ అసలు చరిత్ర.నీ అవకాశవాద రాజకీయం ఎలా ఉంటుందంటే పవర్‌లో ఉంటే జుట్టు పట్టుకుంటావు. లేకపోతే అగ్రవర్ణాల తో రాజకీయం చేస్తారు. నీ గురించి, మీ ఆయన గురించి డబ్బా కొట్టుకుంటావు. మీకు అంతసీను ఉంటే నీ కొడుకుకు ఎందుకు ధర్మవరం సీటు ఇప్పించుకోలేకపోయావు. నీ వద్ద ఎంపిపిగా పని చేసిన దగ్గుపాటి ప్రసాద్ ఎంఎల్‌ఏ టికెట్ తెచ్చుకోకలిగితే నీ చేత ఎందుకు కాలేదు. ఎందుకంటే మీకు అంతసీను లేదు.ప్రసన్నాయపల్లిలో మిమ్మల్నే నమ్ముకున్న ముగ్గురు టిడిపి కార్యకర్తలను హత్య చేయిస్తే నువ్వు డబ్బులు తీసుకుని రాజీ చేయించావు. కామిరెడ్డిపల్లిలో నిన్నే నమ్ముకున్న మీ అనుచరులను హత్య చేస్తే నీ కొడుకు శిక్ష తప్పించుకునేందుకు పరస్పరం రాజీ చేసుకున్నారు. మరి నిన్ను నమ్ముకున్నోళ్లకు చేసిందేమిటి.జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండు అంటూ చెబుతున్నావు సునీత..ప్రకాష్‌రెడ్డిని జైలుకు పంపాలంటే మీకు రూలింగ్ కావాలేమో. ప్రకాష్‌రెడ్డి జైలుకు వెళ్లేందుకు ఏ రూలింగ్ అవసరం లేదు. 20 ఏళ్లు జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధం.రాష్ట్రంలో రాక్రీట్ సంస్థ చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులను ఆపేసి వేల కుటుంబాలను వీధులపాలు చేశావు. పెండింగ్ పనులను పూర్తి చేస్తామని ఆ సంస్థ కోర్టుకు మొరపెట్టుకున్నా నువ్వు అడ్డుపడి ఆపావు. ఆలమూరు, కొడిమి జగనన్నకాలనీల్లో 10 వేల మందికి ఇళ్లు నిర్మించే అవకాశాన్ని కూడా నువ్వు అడ్డుకున్నావు. పాపంపేట వద్ద ఇళ్లు కూల్చేయించావు. అప్పటి నుంచి 110 ఎకరాల శోత్రియం భూముల్లో ఇళ్లు కట్టుకున్నవారందరూ భయపడుతున్నారు. రాత్రిళ్లు జేసీబీల సౌండు వినిపిస్తే చాలు...సునీతమ్మ జేసీబీలను పంపించి తమ ఇళ్లు కూల్చేయిస్తోందేమోనని భయపడుతున్నారు. అందుకే నీ భర్త కంటే కూడా నువ్వంటేనే ఎక్కువగా భయపడుతున్నారన్నారు. మళ్లీ అధికారంలోకి రామనే తెలుసు కాబట్టే అందినికాటికి దోచుకుంటున్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు. ఎవరూ మీ తాటాకు చప్పళ్లకు భయపడే పరిస్థితి లేదు. అంతేకాని మాటలు మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఎన్‌ఎస్‌గేటులో అరవిందరెడ్డి పై హత్యాయత్నం, అనేక గ్రామాల్లో ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు నుంచి జరుగుతున్న దాడులపై ఏ రోజూ తనకు సంబంధం లేదని సునీతమ్మ స్టేట్‌మెంట్ ఇవ్వలేదు. నువ్వు స్టేట్‌మెంట్ ఇవ్వలేదు కాబట్టి ఇవన్నీ నువ్వు చేయించినట్లే భావించాల్సి వస్తుంది. తప్పనిసరిగా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. తస్మాత్ జాగ్రత్త పరిటాల సునీతమ్మ అని మాజీ ఎమ్మెల్యే వైకాప నేత తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు రంగంపేట గోపాల్ రెడ్డి, జడ్పిటిసి చంద్రశేఖర్, మండల కన్వీనర్లు గోవిందరెడ్డి, బండి పవన్, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోనా రఘుపతి పుట్టినరోజు సందర్భంగా దుప్పట్ల పంపిణీలు

- వైయస్ఆర్సీపీ బాపట్ల జిల్లా దివ్యాంగుల అధ్యక్షులు చల్లా రామయ్య




బాపట్ల - నవభూమి : మాజీ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి పుట్టినరోజు సందర్భంగా వైయస్ఆర్సీపీ బాపట్ల జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు చల్లా రామయ్య ఆధ్వర్యంలో చీల్ రోడ్ సెంటర్ వద్ద మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కేక్ కటింగ్ చేసి వితంతువులు,మహిళలకు,రిక్షా కార్మికులకు, ఆటో డ్రైవర్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్లా రామయ్య మాట్లాడుతూ రాజకీయాల్లో హుందాతనం ఒక అరుదైన లక్షణమని ఆ లక్షణానికి సజీవ నిదర్శనంగా నిలిచి హుందా రాజకీయాలకు చిరునామా గా కీర్తి గడించిన వ్యక్తి, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.?ప్రస్తుత రాజకీయాల్లో కక్షసాధింపులు, వ్యక్తిగత విమర్శలు సర్వసాధారణమైన తరుణంలో, అభివృద్ధిని మాత్రమే అజెండాగా తీసుకుని, హుందాతనాన్ని ఆభరణంగా ధరించి, ఉన్నత పదవులకే ఆయన వన్నె తెచ్చారన్నారు.తండ్రి కోన ప్రభాకర రావు ఆశయాలకు వారసుడిగా, బాపట్ల ప్రజల చిరకాల స్వప్నమైన జిల్లా కేంద్రాన్ని సాధించడంలో ఆయన చూపిన పట్టుదల చారిత్రాత్మకమైనదన్నారు.అంతేకాక, బాపట్ల నియోజకవర్గ రూపురేఖలను మార్చిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన సారథ్యం వహించారు. దశాబ్దాల నిరీక్షణకు తెరదిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటును సాధించడం, పట్టణ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి పథంలో నడిపించడం వంటి అంశాలు ఆయన దార్శనికతకు, అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిలువుటద్దంలా నిలుస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, దమ్ము దయానందరావు, పేర్లీ రంజిత్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలో లావణ్య ఆసుపత్రి సీజ్



అనంతపురం ఆగస్టు 03 నవభూమి :అనంతపురం నగరం లోని రామచంద్రనగర్‌లో డాక్టర్ రమణా నాయక్ నిర్వహిస్తున్న లావణ్య హాస్పిటల్ లో ఆదివారం ఉదయం బుక్కరాయసముద్రం మండలం చదల్ల గ్రామానికి చెందిన రాధిక 34 సంవత్సరాల వయసు కలిగిన మహిళ శస్త్రచికిత్స కోసం చేరినట్టు ఆమె బంధువులు తెలిపారు.ఐతే శస్త్ర చికిత్స అనంతరం అధిక రక్తస్రావం కావడంతో ఆమె షాక్‌కు గురి అయ్యిఆసుపత్రిలోమరణించినట్టుప్రాథమిక విచారణతో తెలిసింది. అయితే మరణించిన మహిళ కుటుంబానికి చెందిన బంధువులు ఆమె మృతదేహాన్ని అక్కడే ఉంచి మరణానికి శస్త్ర చికిత్స చేసిన వైద్యుడు నిర్లక్ష్యం కారణంగానే ఆమె మృతి చెందిందని ఆసుపత్రి ముందే ధర్నా చేశారు.ఈ ఘటనకు సంబంధించి విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జ్ అధికారి డాక్టర్ అనుపమ జేమ్స్ తన సిబ్బందితో కలిసి ప్రాథమిక విచారణ జరిపి తక్షణ చర్యగా ఆసుపత్రిని సీజ్ చేసినట్లు తెలిపారు, అంతేగాక ఈ ఆసుపత్రిలో గతంలో కూడా ఇలాంటి ఘటన జరగడం వల్ల ఆసుపత్రిని సీజ్ చేసినట్లు తెలిపారు . అయితే డాక్టర్ గుట్టుచప్పుడు కాకుండా గతంలో సీజ్ చేసిన డోర్ కాకుండా మరో ద్వారం ఏర్పాటు చేసుకొని వైద్యం మొదలు పెట్టి నట్లు గుర్తించినట్టు తెలిసింది అని తెలిపారు. ఈ క్రమం లో నే ఈ సంఘటన జరిగినట్టు తెలుస్తోంది అని తెలిపారు. అలాగే ఈ ఘటన పై విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## దళారీ వ్యవస్థను రద్దు చేయాలి

చిట్వేలి, నవభూమి:-బొప్పాయి మధ్య దళారీ వ్యవస్థను రద్దు చేసి కిలోకు రూ.16 చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చే శారు. శనివారం చిట్వేలి ఎంఈవో కార్యాలయం సమీపంలోని భవనంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పంట ప్రారంభంలో టన్ను రూ.16, 17 వేలు పలికిన ?ధర క్రమేణా తగ్గుతూ ట న్ను ధర రూ.7 వేలు చేశారన్నారు. కలెక్టర్ నిర్ణయించిన కిలో రూ.9 ధర పట్ల రైతులు సమ్మతించడంలేదన్నారు. కిలో రూ.16 చెల్లించాలని, దళారీ వ్యవస్థను రద్దు చేయాలని, టన్నుకు 100 కిలోల తరుగు తీయడాన్ని ఆపివేయాలని డిమాండ్ చేశారు. మార్క్ ఫండ్‌ను అమలు చేసి రైతులకు న్యాయం చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం మార్కెట్ యార్డును ఏర్పాటు, హార్టికల్చర్ మార్కెట్ యార్డు అధికారులతో రైతులకు రూ.16 తగ్గకుండా ధర ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



# డ్వాక్రా దుకాణాలకు పైరవీలు



విశాఖపట్నం నవభూమి:-నగరంలోని రైతుబజార్లలో దుకాణాల కోసం డ్వాక్రా సంఘాల సభ్యులు పోటీ పడుతున్నారు. ఇందుకోసం ఒక్కో గ్రూపు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకూ నజరానాగా సమర్పించడానికి సిద్ధపడుతోంది. విశాఖ జిల్లాలో మొత్తం 13 రైతుబజార్లు ఉండగా, వాటిలో 72 డ్వాక్రా దుకాణాలు, మరో 28 దివ్యాంగుల దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవాలని గత నెలలో జాయింట్ కలెక్టర్ ప్రకటించారు. ప్రతి డ్వాక్రా గ్రూపు మూడేళ్ల తరువాత ఖాళీ చేసి వెళ్లిపోవాలనే నిబంధనతో ఈ దుకాణాలు కేటాయిస్తున్నారు. వీటి ద్వారా బజార్లలో టమాటా, బంగాళాదుంపలు, ఉల్లిపాయలు విక్రయించుకునే అవకాశం ఉంది. భారీగా వ్యాపారం జరుగుతున్నందున వీటి కోసం చాలామంది పోటీ పడుతున్నారు. ఇప్పుడు భారీగా దరఖాస్తులు రావడంతో సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టరేట్ సమక్షంలో లాటరీ తీసి కేటాయించాలని నిర్ణయించారు.తెర వెనుక లాబీయింగ్ రైతుబజార్లలో వ్యాపారానికి, అక్కడి లాభాలకు అలవాటుపడిన డ్వాక్రా గ్రూపులు మళ్లీ మళ్లీ దుకాణాలు దక్కించుకోవాలని యత్నిస్తున్నాయి. అందుకని అదే గ్రూపులో వేరే సభ్యుల పేరుతో దరఖాస్తులు సమర్పించారు. మరికొందరు వేరే గ్రూపులో చేరి ఆ పేరుతో దరఖాస్తు చేశారు. వీటిని పరిశీలించే బాధ్యత సిటీలో మెప్మాకు, జిల్లాలో డీఆర్‌డీఏకు అప్పగించారు. దాంతో పాటు గోపాలపట్నంలోని మార్కెటింగ్ శాఖాధికారులు కూడా పరిశీలిస్తున్నారు. కొత్త గ్రూపులకు అవకాశం ఇవ్వాలనేది ప్రభుత్వం ఆలోచన. కానీ ఎలాగైనా మళ్లీ దక్కించుకోవాలని కొన్ని డ్వాక్రా గ్రూపులు యత్నిస్తున్నాయి. దాంతో ఎమ్మెల్యేలు, వారి దగ్గర వ్యక్తిగత సహాయకులు, మార్కెటింగ్ శాఖ అధికారులను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇందుకోసం వారు లక్ష రూపాయల నుంచి రెండు లక్షల రూపాయల వరకూ ముట్ట జెబుతున్నారు. ఈ మొత్తాలను కొందరు హోల్‌సేల్ వ్యాపారుల వద్ద తీసుకొని మరీ ఇస్తున్నారు. దుకాణం వస్తే ఆ వ్యాపారుల దగ్గరే అన్నీ కొనాలనేది ఒప్పందం. ఈ నేపథ్యంలో జిల్లాలో ఒక్కో ఎమ్మెల్యే పదేసి గ్రూపుల పేర్లు సిఫారసు చేసినట్టు ప్రచారం జరుగుతోంది. మరికొందరు ఎమ్మెల్యేలు అయితే తమ వారికి ఫలానా బజారులోనే దుకాణం ఇవ్వాలని ఒత్తిడి పెడుతున్నారు. ఇన్ని సిఫారసుల మధ్య లాటరీ పారదర్శకంగా జరిగే అవకాశం లేదు. గతంలో కూడా మార్కెటింగ్ శాఖలో ఓ అధికారి చక్రం తిప్పి వారి మనుషులకు ప్రధాన బజార్లలో దుకాణాలు ఇప్పించుకున్నారు. అప్పుడు కూడా లాటరీయే తీశారు కానీ వారికి అవసరమైనవి దక్కించుకున్నారు. ఆ అధికారి ఇప్పుడు లేకపోయినా మళ్లీ అదే తంతు నడిపించాలని కొందరు యత్నిస్తున్నారు. జాయింట్ కలెక్టర్ ఈ విషయంలో ఎవరినీ విశ్వసించకుండా, ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా లాటరీ తీయాలని దరఖాస్తుదారులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజల సమస్యలపై పోరాటమే 'వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్' లక్ష్యం

**నెల్లూరు,ఆగస్టు 3,(నవభూమి):**ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ.. ప్రజలకు అండగా నిలబడటమే లక్ష్యంగా వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్ పని చేస్తుందని వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్ చైర్మన్, ఫౌండర్ జి చంద్రకుమార్ పేర్కొన్నారు.నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్ చైర్మన్,ఫౌండర్ జి చంద్రకుమార్ మాట్లాడుతూ 2025 వ సంవత్సరంలో ఎన్ సి టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్ సంస్థని రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు.దేశంలోని అన్ని రాష్ట్రాలలో ప్రజల సమస్యలపై న్యాయపోరాటం చేసే దిశగా వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్ సంస్థ పని చేస్తుందన్నారు. వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్ సంస్థ జాతీయ వైస్ చైర్మన్ గా సిహెచ్ శ్రీనివాసరెడ్డి (తెలంగాణ), జాతీయ అధ్యక్షులుగా బాలాజీ శంకర్ సింగ్ (కాకినాడ),కార్యదర్శిగా ఎన్ ఉషారాణి (తెలంగాణ), ఉపాధ్యక్షులుగా వై రఘు (కర్ణాటక),సందీప్ కుమార్ (ఢిల్లీ), కార్యదర్శులుగా టీ సూరజ్ సింగ్ (హిమాచల్ ప్రదేశ్),విజయ్ కుమార్ (చెన్నై),ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎం చైతన్య కుమార్ రెడ్డి, ట్రెజరర్ లీగల్ అడ్వైజర్ గా బి అంజన్ సింగ్ (మహారాష్ట్ర), ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా సునీల్ కుమార్ మిశ్రా (హర్యానా) ఈ సభ్యులు అందరినీ ఈ సంస్థలో నియమించడం జరిగిందన్నారు. నూతన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వాయిస్ ఆఫ్ సోషల్ జస్టిస్ సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




## మేయర్ మహమ్మద్ వసీం విమర్శ





**అనంతపురం ఆగస్టు 03 నవభూమి :**రాష్ట్రంలో కూటమి పాలనలో అభిరుద్ది జరగకపోగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యం చేశారని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు.నగర పరిధిలోని 50వ డివిజన్ లో మేయర్ మహమ్మద్ వసీం స్థానిక కార్పొరేటర్ శేఖర్ బాబుతో కలసి హెచ్ఎల్సి కాలనీలో బాబు షూరీటి మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటా పర్యటించి క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా మేయర్ మహమ్మద్ వసీం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు నాయుడు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో సంక్షేమ పథకాలు క్రమం తప్పకుండ అందించి ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసారని, కరోనా లాంటి క్లిష్ట పరిస్థితిలో కూడా ప్రజలకు ఏ లోటు రానీకుండా సంక్షేమ పథకాలను ఆపకుండా అమలు పేద ప్రజలను కాపాడిన గొప్ప దార్శినికుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.గతంలో ఎన్నడూ లేని రీతిలో 50వ డివిజన్ పరిధిలో వైసీపీ హయాంలో రూ.3.75 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఖర్చు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నేతలు నరేంద్ర, అనిల్, గోవింద రెడ్డి, రఘునాథ్ గౌడ్, మహబూబ్ బాషా, శివమ్మ,రవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**బాపట్ల - నవభూమి :** సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం లో, ప్రతీ మండల స్థాయిలోని రెవెన్యూ కార్యాలయం లో, రేపల్లె, చీరాల రెవెన్యూ డివిజన్ కార్యాలయం లో జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. దానితో పాటుగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అలాగే వారి యొక్క అర్జీల నమోదు , నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు ৷1100৷ (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.

## పేదవర్గాల వారిని ఆదుకునే కార్యక్రమమే పీ4



**బద్వేలు, నవభూమి:-**పేదవర్గాల వారిని ఆదుకునే కార్యక్ర మమే పీ4 అని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ కృష్ణ దేవరాయ నగర్ పరిధిలో శనివారం స్వయం సహాయక సంఘాల సభ్యుల గ్రూపు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో చంద్రమోహన, గోపవరం తహశీల్దారు త్రిభువన రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డిలు పాల్గొని పీ4 కార్యక్రమ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. అట్టడుగున ఉన్న పేదల కుటుంబాలకు చెందిన వారిని అధిక సంపద ఉన్న వారు సపోర్టుగా నిలిచి వారి అ?భివృద్ధికి తోడ్పాటు నందించాలని తెలిపారు. అర్హత కలిగిన వారు వెంటనే సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు.

## అక్రమంగా చేపల వేట నిర్వహిస్తే చర్యలు

**నందలూరు, నవభూమి:-**అన్నమయ్య జిల్లాలోని సోమశిల వెనుకజలాల్లో చేపల అక్రమ వేట నిర్వహిస్తే వారిపై చర్యలు తప్పవని మత్స్యశాఖ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. శనివారం సోమశిల వెనుకజలాల్లో చేపల అక్రమ వేటపై టాస్క్ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెల ఒకటి నుంచి మత్స్యశాఖ అధికారులు వేట చేయనివ్వకుండా నిషేధించినప్పటికీ కొందరు సాగిస్తున్నారన్నారు. దీనిపై కలెక్టర్ శ్రీధర్కు ఫిర్యాదులు అందడంతో స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాలని టాస్క్ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేశారని పేర్కొ న్నారు. తనిఖీల్లో భాగంగా ఈనెల 31 తేదీ వరకు చేపల వేట చేయరాదని, ఖాళీ చేసి వెళ్లిపోవాలని మత్స్యకారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారి ప్రసాద్నాయక్, కానిస్టేబుల్ చెన్నయ్య పాల్గొన్నారు.



# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

◆ నేడు కలెక్టరేట్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ నిర్వహణ ◆ జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

◆ సోమవారం ఉదయం 9.30 నుంచి 1.00 గంట వరకు పిజిఆర్ఎస్

**అనంతపురం ఆగస్టు 03 నవభూమి :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారుఅర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ను ఈ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి Meekosam.ap.gov.in (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు৷.అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ



విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

**రైల్వేకోడూరు, నవభూమి:-** అన్నదాతకు కూటమి ప్రభుత్వం అం డగా నిలుస్తుందని జనసేన రైల్వేకోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కుడా చైర్మన ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. శనివారం రైల్వేకోడూరు నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన యోజన పథకంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాతకు గత వైసీపీ ప్రభుత్వం పెట్టుబడి సా యం కింద తక్కువగా ఇస్తున్నారని, అయితే కూటమి ప్రభుత్వం ఎక్కువగా ఇస్తోందని పేర్కొన్నారు. సూపర్ సిక్స్లో భాగంగా ప్రతి రైతుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.5000, కేంద్ర ప్రభుత్వం ద్వారా రూ.2000 ఇస్తున్నట్లు తెలిపారు. సూపర్సిక్స్ విషయంలో చెప్పిన మాట చెప్పినట్లు కూటమి ప్రభుత్వం ఇస్తోందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ప్రతి ఏటా రూ. రైతుల ఖాతాల్లో రూ.20,000 జమ అవుతుందన్నారు. రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట మండలాల్లో రూ.24,622 మంది రైతులకు రూ.17.24 కోట్లు వారి ఖాతాల్లో జమ అవుతుందన్నారు. ఇటీవల మామిడి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. అలాగే బొప్పాయి రైతులకు కలెక్టర్తో మాట్లాడి రైతులు, దళారులు, మార్వాడీలతో చర్చలు జరిపి టన్నుకు రూ.9000 తగ్గకుండా చేశామని వారు స్పష్టం చేశారు. సుపరిపాలన తొలిఅడుగులో భాగంగా ప్రజల్లోకి వెళ్లినప్పుడు చాలా సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ప్రజలు పేదరికం నుంచి బయటపడాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవనకళ్యాణ్ ఆలోచించి తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే వారందరికీ ఒక్కొక్కరికి రూ.13,000 అందిస్తున్నారన్నారు. అలాగే ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నారన్నారు. అనంతరం రైతులకు మినుము విత్తనాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ మణి, ఏవోలు సందీప్, మల్లిక, సుధాకర్, శ్రీకర్, సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ కోనేటి అమర్నాథ్, ఎంపీడీవో నాగార్జునరావు, టీడీపీ కో డూరు పరిశీలకులు గురిగింజకుంట శివప్రసాద్నాయుడు, కిసాన మోర్చా జిల్లా అధ్యక్షుడు జయప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన పగడాల వరలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి మస్తాన, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ జనసేన కన్వనీర్లు పగడాల వెంకటేష్, జోగినేని మణి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన సంగరాజు రవికుమార్రాజు, మైసూరివారిపల్లె సర్పంచ కారుమంచి సంయుక్త, టీడీపీ కోడూరు క్లస్టర్ ఇనచార్జ్ పఠాన మౌలా, కూటమి నాయకులు పాల్గొన్నారు.




# బడుల్లో అసంపూర్తిగానే నిర్మాణాలు

**విశాఖపట్నం, నవభూమి:-**పాఠశాలల్లో అసంపూర్తిగా నిలిచిపోయిన పనుల పునఃప్రారంభం మరికొంత ఆలస్యమయ్యేలా ఉంది. ప్రస్తుతం పాఠశాల అభివృద్ధి కమిటీ ఖాతాల్లో ఉన్న నిధులతో ఆ పనులు చేయవద్దని విద్యా శాఖ ఆదేశించింది. గత ప్రభుత్వం నాడు-నేడు పథకం రెండో దశ పనులు 2022లో ప్రారంభించింది. జిల్లాలోని 309 పాఠశాలల్లో మౌలిక వసతులు అంటే అదనపు గదులు, ప్రహరీ గోడల నిర్మాణం, లేబొరేటరీలు, లైబ్రరీలు, మరుగుదొడ్లు, ఫ్యాన్లు, లైట్లు, గ్రీన్చాక్ బోర్డులు, ఎల్ఈడీ ఫ్యాన్ల ఏర్పాటుకు సుమారు రూ.115 కోట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. అయితే రెండో దశకు మొదటి నుంచి నిధుల సమస్య వెంటాడింది. రూ.48.73 కోట్లు విడుదల చేసిన అప్పటి ప్రభుత్వం రూ.46.35 కోట్ల విలువైన మెటీరియల్ సరఫరా చేసింది. అందుబాటులో ఉన్న నిధులు, మెటీరియల్తోనే పాఠశాలల్లో పనులు ప్రారంభించారు. అయితే అనుకున్న లక్ష్యం మేర పనులు పూర్తికి నిధుల సమస్య ఏర్పడింది. మొత్తం 522 అదనపు గదుల నిర్మాణం చేపట్టగా, చాలావరకూ మధ్యలో ఉండిపోయాయి.చంద్రంపాలెం ఉన్నత పాఠశాల సహా పలుచోట్ల రెండేళ్ల నుంచి ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. దీంతో తరగతి గదులు చాలని పరిస్థితి నెలకొంది. అదేవిధంగా పాఠశాలల ఆవరణల్లో ఇసుక, రాళ్లగుట్టలు ఉండడం ఇబ్బందిగా ఉంది. సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ ద్వారా కొనుగోలు చేసిన తలుపులు, కిటికీలను అమర్చేందుకు సంబంధిత కాంట్రాక్టర్లు ఇప్పటివరకూ రాలేదు. అవి కూడా పాఠశాలల్లో ఒకచోట ఉంచారు. అయితే కొన్ని పాఠశాలల్లో పనులు పూర్తిచేయగా, సుమారు రూ.80 లక్షల వరకు కమిటీల ఖాతాల్లో ఉన్నాయి. ఈ నిధులతో కొన్ని పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణం పూర్తిచేయడానికి అధికారులు



సిద్ధమయ్యారు. అయితే ఆ నిధులు ఖర్చు చేయవద్దని ఇటీవల విద్యా శాఖ ఆదేశించింది.ఇదిలావుండగా గత వారం మనబడి-మన భవిష్యత్తు పనులకు ప్రభుత్వం రూ.250 కోట్లు విడుదల చేసింది. దీంతో జిల్లాలో పెండింగ్లో ఉన్న పనులు పూర్తిచేయవచ్చునని అధికారులు భావించారు. జిల్లాలో 309 పాఠశాలల్లో పనులు పూర్తికావాలంటే రూ.30 కోట్లు అవసరమని విద్యా శాఖలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు నివేదిక రూపొందించారు. అయితే ఆ నిధులను రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలకు అవసరమైన పలు రకాల మెటీరియల్ సరఫరా చేసే సెంట్రల్ ప్రొక్యూర్మెంట్ కాంట్రాక్టర్లకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తికి ప్రత్యేకించి నిధులు మంజూరుచేసేంత వరకూ ఆగాల్సిందేనని అధికారులు చెబుతున్నారు.

## స్వాధీనం చేసిన రూ.11 కోట్లు బ్యాంకులో జమ



**విజయవాడ-నవభూమి:-**ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం ద్వారా పట్టుబడిన రూ.11 కోట్లు బ్యాంకులో సిట్ అధికారులు శనివారం డిపాజిట్ చేశారు. ఆ నోట్లను వీడియో తీయాలని, విడిగానే ఉంచాలని ఏసీబీ కోర్టులో రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు పిటీషన్ వేశారు. అన్ని నోట్ల కట్టలను ఫొటోలు, వీడియో తీయించినట్లు కోర్టుకు సిట్ అధికారులు తెలిపారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన రూ.11 కోట్లను విడిగానే భద్రపరచాలని సిట్కు ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాల కాపీలను బ్యాంకు అధికారులకు కసిరెడ్డి తరపు న్యాయవాదులు అందజేశారు.కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి పిటిషన్..కాగా, తొలుత సీజ్ చేసిన రూ.11 కోట్లను బ్యాంక్లో డిపాజిట్ చేయకుండా అడ్డుకోవాలని ఏసీబీ కోర్టులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు. సీజ్ చేసిన నోట్ల సీరియల్ నంబర్స్ నోట్ చేయకుండా బ్యాంకులో సిట్ డిపాజిట్ చేసేందుకు సిద్ధమైందని పిటిషన్ దాఖలు చేశారు. ఏసీబీ కోర్టుకు హాజరవ్వాలని ఐవోకు న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. లిక్కర్ స్కాంలో సీజ్ చేసిన నగదును బ్యాంకులో డిపాజిట్ చేసినట్లు ఏసీబీ కోర్టుకు ఐవో తెలిపారు. బ్యాంక్లో డిపాజిట్ చేసిన వివరాల డిపాజిట్ ఫార్మ్ ఇవ్వాలని రాజ్ కసిరెడ్డి తరపు న్యాయవాదులు కోరారు. డిపాజిట్ వివరాలను ఐవో ఏసీబీ కోర్టుకు అందజేశారు.

## మహనీయుడు బళ్లారి రాఘవ



**విజయనగరం నవభూమి:-** తెలుగు రంగానికి విశేష సేవలు అందించి. నాటక రచనలతో సమాజంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు బళ్లారి రాఘవ అని జిల్లా అదనపు ఎస్పీ సౌమ్యలత అన్నారు. శనివారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో బళ్లారి రాఘవ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ బళ్లారి ఉపాధ్యా యుడిగా, న్యాయవాదిగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్గా, రాజకీయ నాయకుడిగా, విభిన్న రంగాల్లో తమ ప్రతిభ ను చాటుకున్నారన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం బళ్లారి రాఘవకు రావు బహుదూర్ బిరుదును ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సుధాకర్, ఏవో శ్రీనివాసరావు, రామకృష్ణ, వెంకటలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.విజయనగరం రింగురోడ్డు: నాటకరంగానికి పితామ హుడుగా బళ్లారి రాఘవ పేరు గాంచారని విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. బళ్లారి రాఘవ జయంతి సందర్భంగా విజ యనగరరలో శనివారం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, టీపీఆర్వో సింహాచలం, మున్సిపల్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగరాజు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో విషాదకర ఘటన

**అల్లూరి జిల్లా నవభూమి:-**రంపచోడవరం మండలం నిమ్మలపాలెంలో షార్ట్ సర్క్యూట్తో ఓ ఇంట్లో మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో సాయి పల్లవి(6), తల్లి గాయత్రి (28) మృతిచెందారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇంట్లో సాయి పల్లవిని వదిలేసి తల్లి గాయత్రి పనుల్లో మునిగిపోయింది. ఈ సమయంలో టీవీ చూస్తూ సాయి పల్లవి పడుకుండిపోయారు. అయితే, ఇంట్లో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించడంతో ఈ అగ్ని ప్రమాదం జరిగింది.అగ్నిప్రమాదానికి గురైన కూతురిని కాపాడుకునే సమయంలో మంటల్లో తల్లికూతుళ్లు చిక్కుకున్నారు. మంటల్లో కాలిపోయిన తల్లి కూతుళ్లను వెంటనే స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో తల్లీబిడ్డ మృతిచెందారు. ఈ ఘటనతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రైతు సంక్షేమమే ధ్యేయం

**కడియం, నవభూమి:-** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం అన్నదాత సుఖీభవ పథకాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ చిన్నరాముడుతో కలిసి ఆయన ప్రారంభించారు. రైతులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల, వ్యవసాయ సాగు లో విధానాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు వివరించారు. రైతులతో ముఖాముఖి నిర్వహించి రైతులు చెప్పిన సమస్యలపై స్పందిస్తూ అధి కారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. అన్నదాత సుఖీభవ ద్వారా మొదటి దఫాలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రూ.7 వేలు చొప్పున జమ చేశాయని, ఒక్కో రైతుకు ఏడా దికి రూ.20 వేలు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈనెల 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. రైతులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్ర పటానికి ధాన్యాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోసిగంటి సత్యవతి, ఎంపీపీ వెలుగుబంటి ప్రసాద్, మార్గాని సత్యనారాయణ, బోడపాటి గోపి, మత్యేటి ప్రసాద్, ముద్రగడ జమీ, ఆదిమూలం సాయిబాబా, మ ర్రెడ్డి రమేష్, పిన్నమరెడ్డి ఈశ్వరుడు, నున్న కృష్ణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.24473 రైతులకు లబ్ధి: నల్లమిల్లి మండలంలోని రామవరంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం సాగునీరందే పరిస్థితి కూడా లేదని, కూటమి ప్రభు త్వం ఏర్పడిన ఏడాదిలోనే సాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా కాలువలను శు భ్రం చేశామన్నారు. కాగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాల్లో భాగంగా అనపర్తి నియోజకవర్గంలో 24473 రైతులకు రూ.17 కోట్ల లబ్ధి చేకూరిందని అన్నా రు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్కళ్యాణ్ చిత్రపటాలకు ధాన్యాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈస్టన్ డెల్టా ప్రాజెక్టు కమిటీ వైఎస్ చైర్మన్ తమలంపూడి సుధాకరరెడ్డి, మత్స్యశాఖ జేడీ నిర్మల, నియోజకవర్గ ప్రత్యేకాధాకారి ప్రేమ్కుమార్, ఏడీఏ కృష్ణ, దత్తుడు శ్రీను, ఆళ్ల గోవిందు, సర్పంచ్లు హేమతులసి, గంగాభవాని, కూటమి నాయకులు పాల్గొన్నారు.26,227 మంది రైతులకు లబ్ధి: బత్తుల స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఏర్పా టు చేసిన నియోజకవర్గం స్థాయి కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమ ణ చౌదరి విచ్చేశారు. ముందుగా అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకాలను ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ సందేశాన్ని, సీఎం చంద్రబాబు సందేశాన్ని లైవ్ టెలికాస్టను తెరపై వీక్షించారు. అనంతరం జరిగిన రైతు సదస్సులో మాట్లాడుతూ రెండూ పథకాల కింద నియోజకవర్గంలోని మొదటి విడతగా 26,227 మంది రైతుల ఖాతాల్లో రూ.17,83,010 00 నిధులు జమ చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు వారు రాజమహేంద్రవరం ఆర్డీవో కృష్ణనాయక్తో కలిసి చెక్ను విడుదల చేశారు. కోరుకొండ మండలంలో 8,503 మంది రైతులకు రూ.4.71 కోట్లు, సీతానగరంలో 6328 మందికి రూ.3,42,04000, రాజానగరంలో 8,752 మందికి రూ.4.98 కోట్లు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్లు జాజుల రాము, కర్రి లక్ష్మీసరోజ, రొంగల శ్రీనివాస్, నాయకులు అడపా శ్రీనివాస్, అడ్డాల శ్రీనివాస్, బదిరెడ్డి దొర, తెలగంశెట్టి దొర, కంటే నాగ కేశవరావు,అడపా వీరబాబు, తెలగంశెట్టి శ్రీను, బుద్దా బాపూజీ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.





## ఘనంగా మాజీ ఎమ్మెల్యే కోన జన్మదిన వేడుకలు

**బాపట్ల - నవభూమి :** బాపట్ల శాసనసభ మాజీ సభ్యులు రాష్ట్ర శాసనసభ మాజీ ఉపసభాపతి కోన రఘుపతి జన్మదిన వేడుకలను వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆయన స్వగృహం వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలకు బాపట్ల, కర్లపాలెం, పిట్టల వాని పాలెం మండలాల నుంచి కోన అభిమానులు, వైసిపి నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రజలు హాజరై గజమాలలతో సత్కరించి రఘుపతి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఒక మాజీ శాసనసభ్యుడి జన్మదిన వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ ప్రియతమ నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల బాపట్లలో చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా కోన రఘుపతి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో నాపై అభిమానంతో విచ్చేసి నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రజలకు వైసిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. బాపట్ల అభివృద్ధే లక్ష్యంగా పదవిలో ఉన్నా లేకపోయినా అహర్నిశలు శ్రమిస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాపట్ల అభివృద్ధికి నా అవసరాన్ని ప్రజలు గుర్తించారని ఈ సందర్భంగా రఘుపతి పేర్కొన్నారు. తమపై చూపుతున్న ఆదరాభిమానాలకు ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, చేజర్ల నారాయణరెడ్డి, కొక్కిలిగడ్డ చెంచయ్య ,కోకి రాఘవరెడ్డి, జోగి రాజా, చింతల రాజశేఖర్, అడే చందు, తన్నీరు అంకమ్మరావు, ఇనగలూరి మాల్యాద్రి, చల్లా రామయ్య, దేవరకొండ గోపి, దొంతిబోయిన సీతారామిరెడ్డి, మారుప్రోలు ఏడుకొండలు రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రావెల్ దోపిడీ



**సూళ్లూరుపేట, నవభూమి:-** సూళ్లూరుపేట డివిజన్‌లో గ్రావెల్ దోపిడీ ఆగడం లేదు. గ్రావెల్ అక్రమ రవాణాతో మాఫియా మళ్లీ చెలరేగిపోతోంది. కొంతకాలం స్తబ్దుగా ఉన్న అక్రమార్కులు అందిన కాడికి దోచుకుంటున్నారు. అధికారుల నుంచి ఎలాంటి అనుమతులూ తీసుకోకుండా గ్రావెల్‌ను అమ్ముకుని జేబులు నింపుకుంటున్నారు. సీజేఎసఎఫ్, అసైన్డ్ భూముల్లో ఎక్స్‌కవేటర్లతో సాయంతో రాత్రికిరాత్రే గుట్టుచప్పుడు కాకుండా గ్రావెల్‌ను తవ్వి టిప్పర్లలో నింపి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇలా దొరవారిసత్రం మండలం పూలతోటమిట్ట నుంచి సూళ్లూరుపేట, ఇతర ప్రాంతాలకు అక్రమంగా గ్రావెల్ తరలించి రూ.లక్షలు ఆర్జిస్తున్నా మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇంటి అవసరాల కోసం కొంత గ్రావెల్ తవ్వుకుంటే కేసులు నమోదు చేసే అధికారులు ఈ అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సూళ్లూరుపేటలో కొత్తగా ఏర్పాటు చేసే రియల్ ఎస్టేట్ వెంచర్లకు, కొన్నిచోట్ల పరిశ్రమలకు పెద్ద మొత్తంలో గ్రావెల్ అవసరమవుతోంది. దీన్ని అవకాశంగా తీసుకుని కొంతమంది అక్రమార్కులు రాజకీయ నేతల పలుకుబడితో నిబంధనలకు విరుద్ధంగా గ్రావెల్ అక్రమ రవాణా సాగిస్తున్నారు. పూలతోటమిట్టలో అసైన్డ్, సీజేఎసఎఫ్ భూముల్లో చీకటిపడితే చాలు ఎక్స్‌కవేటర్ల సాయంతో గ్రావెల్ తవ్వి పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా సూళ్లూరుపేట, తడ, శ్రీహరికోట ఇతర ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఇక్కడ దొరికే గ్రావెల్‌కు మంచి గిరాకీ ఉండడంతో అక్రమార్కులకు కలిసివచ్చింది. చీకటిపడితే చాలు దొరవారిసత్రం నుంచి సూళ్లూరుపేట వరకు గ్రావెల్ అక్రమ రవాణాచేసే టిప్పర్లు రయ్..రయ్ అంటూ తిరుగుతున్న పట్టించుకునే వారు కరువయ్యారు.ఈ గ్రావెల్‌ను మన్నారుపోలూరు, శ్రీహరికోటకు వెళ్లే మార్గంలో ఉండే వెంచర్లకు తోలి చదును చేస్తున్నా మౌనం వెనుక అర్థం ఆంతర్యం ఏమిటో? ఇప్పటికైనా అధికారులు గ్రావెల్ అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

## తిరునగరికి తగ్గనున్న ట్రాఫిక్ సమస్య



**తిరుపతి, నవభూమి:-** జిల్లాలో రూ. 113 కోట్లతో రెండు నేషనల్ హైవేస్ ప్రాజెక్టు పనులకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ శనివారం మంగళగిరి నుంచీ సీఎం చంద్రబాబుతో కలసి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. మదనపల్లె-నాయుడుపేట రోడ్డు బైపాస్ సెక్షన్‌కు సంబంధించి ఎన్‌హెచ్ 71లో తిరుపతి నగర శివార్లలో 22 కిలోమీటర్ల మేరకు రోడ్డు అభివృద్ధి కోసం రూ. 22 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ పనుల కింద రోడ్డు మార్కింగ్, ట్రాఫిక్ సైన్ బోర్డులు, సోలార్ బ్లింకర్లు వంటివి ఏర్పాటు చేయాల్సి వుంది.తిరుపతి వెలుపల పూతలపట్టు-నాయుడుపేట రోడ్డును మదనపల్లె - తిరుపతి రోడ్డును కలిపే ఈ రోడ్డు పనులు పూర్తయితే తిరుపతి నగరంపై మదనపల్లె వైపు నుంచీ ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుంది. మదనపల్లె వైపు నుంచీ వచ్చే వారు రేణిగుంట రైల్వే జంక్షన్‌కు, విమానాశ్రయానికి త్వరగా చేరుకోగలుగుతారు. ప్రయాణ వ్యవధితో పాటు కాలుష్యం కూడా తగ్గుతుంది. కాగా శ్రీసిటీ జీరో పాయింట్ వద్ద, తడ-నెల్లూరు ఎన్‌హెచ్ 16వ సెక్షన్‌లో చిల్లకూరు సెంటర్ వద్ద రెండు కిలోమీటర్ల మేరకు రోడ్డు అభివృద్ధి కోసం రూ. 91 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే పనులకు నితిన్ గడ్కరీ శంకుస్థాపన చేశారు. ఈ రెండు చోట్లా ఫోర్ లేన్ స్థాయిలో రోడ్లు అభివృద్ధి చేయనున్నారు. ఆ పనుల్లో భాగంగా ఆరు చోట్ల బాక్సు కల్వర్టులు, రెండు చోట్ల పైప్ కల్వర్టులు, ఒక బస్ షెల్టర్ నిర్మించనున్నారు. ఈ పనులు పూర్తయితే రోడ్డు ప్రమాదాలు తగ్గనున్నాయి. కృష్ణపట్నం పోర్టుకు, షార్‌కు కనెక్టివిటీ పెరుగుతుంది. ప్రయాణ వ్యవధి, కాలుష్యం తగ్గుతాయి. ముఖ్యంగా స్కూలు పిల్లలకు, పాదచారులకు రోడ్డు ప్రమాదాల నుంచీ భద్రత కలగడమే కాకుండా చిల్లకూరు, శ్రీసిటీ జంక్షన్లలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి.

## నిర్లక్ష్యమే ని'దర్శనం'

**విజయవాడ-నవభూమి:-** ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల నిర్వహణకు సంబంధించి రెండు దశాబ్దాలుగా జరుగుతున్న తీరూతెన్నులు చూస్తే.. సామాన్య భక్తులకు తలెత్తుతున్న ఇబ్బందులే ప్రధానంగా కనిపిస్తున్నాయి. అంతరాలయ దర్శనాల వల్లే ఇలా జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే. అధికార, అనధికార అంతరాలయ దర్శనాలతో సామాన్య భక్తులు ఇబ్బందులు పడటమే కాకుండా నిర్వహణ తీరుపై తిరగబడే పరిస్థితులు వస్తున్నాయి. రాష్ట్రంలోనే రెండో అతిపెద్ద దేవస్థానమైనప్పటికీ ఈ అంతరాలయ దర్శనాలను కట్టడి చేయలేని పరిస్థితి ఏర్పడింది. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో మాదిరిగా.. ఇంద్రకీలాద్రిపై కూడా ఎలాంటి సిఫార్సులు, వీఐపీల సేవలో తరించకుండా సామాన్య భక్తులే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉంది.అధికార, అనధికార దర్శనాలు ఎందుకు అనుమతించటం? కొందరు దర్జాగా అంతరాలయ దర్శనాలు చేసుకుంటుంటే, ఎందరో సామాన్య భక్తులు క్యూలైన్లలో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఉత్సవాల్లో చాలామంది నేరుగా చినరాజగోపురం వద్దకు వచ్చేస్తున్నారు. లోపలికి పంపించే వరకు పట్టుబడుతున్నారు. ఈ అంతరాలయ దర్శనాలతో రూ.500 టికెట్ కొనుగోలు చేసిన వారి క్యూ కూడా ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. ప్రతి ఉత్సవాల్లోనూ రూ.500 టికెట్ కొనుగోలు చేసిన భక్తులు, అనధికారిక అంతరాలయ దర్శనాలు చేసుకునే వారి మధ్య గొడవలు జరుగుతూనే ఉన్నాయి.సిఫార్సులు దరిచేరనీయొద్దు ఉత్సవాల్లో కొండపై డ్యూటీలు చేసే పోలీసులు, రెవెన్యూ, దేవస్థాన, ఎమ్మెల్యేలు, వారి కార్యాలయాల సిబ్బంది, నామినేటెడ్ పదవులు కలిగినవారు ప్రొటోకాల్ ముసుగులో అనధికారికంగా దర్శనానికి వస్తున్నారు. వీరికి అడ్డు చెప్పేవారే లేరు. ఇక ఉత్సవ కమిటీ సభ్యులు కూడా అంతే. వీరిని నియంత్రించే సాహసం ఎవరూ చేయలేకపోతున్నారు.

# ఫేక్ సర్టిఫికెట్లపై ఏయూ దృష్టి

**విశాఖపట్నం, నవభూమి:-** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలల్లో ఇతర రాష్ట్రాలకు చెందిన ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లతో చేరిన విద్యార్థులపై అధికారులు దృష్టిసారించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరు ఫేక్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లతో ఇక్కడ డిగ్రీ కళాశాలల్లో చేరుతున్నట్టు 'ఆంధ్రజ్యోతి' కథనాలు ప్రచురించింది. దీనిపై స్పందించిన ఏయూ అధికారులు విచారణకు ఆదేశించారు. ఈ మేరకు కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ (సీడీసీ) డీన్ టీవీ కృష్ణ ఏయూ పరిధిలోని డిగ్రీ కాలేజీలకు కీలక ఆదేశాలను జారీచేశారు. 2022-23 విద్యా సంవత్సరంలో ఇతర రాష్ట్రాలకు చెందిన ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లతో డిగ్రీ కోర్సుల్లో చేరిన విద్యార్థుల ఈక్వెలెన్స్ (రాష్ట్రానికి చెందిన ఇంటర్మీడియట్ బోర్డుతో సమానంగా గుర్తించేలా) సర్టిఫికెట్, జెన్యూనిటీ సర్టిఫికెట్లను యూనివర్సిటీకి పంపించాలని ఆదేశించారు. ఆయా విద్యార్థులు ఈ రెండు సర్టిఫికెట్లను ఈ నెల 20వ తేదీలోగా వర్సిటీకి అందించాలని, వాటిని సరిచూసిన తరువాతే సదరు విద్యార్థుల ఫలితాలను వెలువరిస్తామని స్పష్టంచేశారు. తాజా ఉత్తర్వులతో ఫేక్ ఇంటర్మీడియట్ సర్టిఫికెట్లతో డిగ్రీ కోర్సుల్లో చేరిన విద్యార్థుల లెక్క తేలుతుందని అధికారులు చెబుతున్నారు. తాజా చర్యలు ద్వారా భవిష్యత్తులో ఈ తరహా ప్రవేశాలకు అడ్డుకట్ట వేసేందుకు అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.స్టాండింగ్ కమిటీ ఎన్నికల బరిలో 20 మంది కూటమి నుంచి పది మంది, వైసీపీ నుంచి పది మంది...నామినేషన్ ఉపసంహరించుకున్న మహ్మద్ సాదిక్ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల బరిలో 20 మంది నిలిచారు. కమిటీలో పది మంది సభ్యులను ఎన్నుకునేందుకు గత నెల 21న కమిషనర్ కేతన్‌గార్గ్ నోటిఫికేషన్ జారీచేయగా, 21 మంది నామినేషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. వారిలో కూటమి నుంచి 11 మంది, వైసీపీ నుంచి పది మంది ఉన్నారు. స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో పోటీకి జనసేన దూరంగా ఉంటున్నట్టు ప్రకటించినప్పటికీ ఆ పార్టీకి మద్దతు ప్రకటించిన ఇండిపెండెంట్ కార్పొరేటర్ (39వ వార్డు) మహ్మద్ సాదిక్ నామినేషన్ దాఖలు చేయడం కూటమి అభ్యర్థుల్లో కలకలం రేపింది. చివరకు జనసేన పార్టీ నేతల ఆదేశాలు మేరకు మహ్మద్‌సాదిక్ శనివారం అదనపు కమిషనర్ ఎస్.ఎస్.వర్మ ఛాంబర్‌కు వెళ్లి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. దీంతో కూటమి నుంచి పది మంది, వైసీపీ నుంచి పది మంది మాత్రమే పోటీలో నిలిచినట్టయ్యింది. జీవీఎంసీ



కౌన్సిల్‌లో కూటమికి 63 మంది, వైసీపీకి 34 కార్పొరేటర్ల బలం ఉంది. దీంతో కూటమి అభ్యర్థుల గెలుపు లాంఛనమేననే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నెల ఆరో తేదీన ఎన్నిక జరగనున్నది.పోటీలో ఉన్న అభ్యర్థులు... (బ్రాకెట్‌లో వార్డు, పార్టీ) 1. గంకల కవిత (48, బీజేపీ), 2. దాడి వెంకట రామేశ్వరరావు (89, టీడీపీ), 3. సేనాపతి వసంత (97, టీడీపీ), 4. మొల్లి హేమలత (5, టీడీపీ), 5. మాదంశెట్టి చినతల్లి (84, టీడీపీ), 6. గేదెల లావణ్య (17, టీడీపీ), 7. రాపర్తి త్రివేణివరప్రసాదరావు (93, టీడీపీ), 8.రౌతు శ్రీనివాసరావు (79, టీడీపీ), 9.మొల్లి ముత్యాలు (88, టీడీపీ), 10. కొణతాల నీలిమ (80, టీడీపీ), 11. నక్కెళ్ల లక్ష్మి (20, వైసీపీ), 12. సాది పద్మారెడ్డి (24, వైసీపీ) 13. పల్లా అప్పలకొండ (28, వైసీపీ) 14. బిపిన్‌కుమార్‌జైన్ (31, వైసీపీ) 15. గుండపు నాగేశ్వరరావు (40, వైసీపీ), 16. కోడిగుడ్ల పూర్ణిమ (41బీ వైసీపీ), 17. రెయ్యి వెంకటరమణ (51, వైసీపీ), 18. కేవీఎన్ శశికళ (55, వైసీపీ), 19. మహ్మద్ ఇమ్రాన్ (66 వైసీపీ), 20. ఉరుకూటి రామచంద్రరావు (70, వైసీపీ) భారీగా మత్తు ఇంజక్షన్లు పట్టివేత నాలుగు కిలోల గంజాయి కూడా...ఒకరిని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ ఒక ఇంట్లో భారీగా నిల్వ చేసిన మత్తు ఇంజక్షన్లతోపాటు నాలుగు కిలోల గంజాయిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని తదుపరి చర్యలు నిమిత్తం ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు. దీనికి సంబంధించి టాస్క్‌ఫోర్స్ పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెందుర్తికి చెందిన బిపిన్‌కుమార్‌ఘోష్ అలియాస్ ఆషిఫ్ అలియాస్ పెందుర్తి రాజు (36) గతంలో గంజాయి, మత్తు ఇంజక్షన్లు వినియోగించేవాడు. మత్తు ఇంజక్షన్లను రెండు మోచేతులపై చేసుకోవడంతో నరాలు దెబ్బతిని పనిచేయడం మానేశాయి. మత్తు ఇంజక్షన్లు, గంజాయి వాడితే ప్రాణాలు పోతాయని వైద్యులు హెచ్చరించడంతో కొంతకాలంగా వాటిని వినియోగించడం మానేశాడు. భార్య, ఇద్దరు పిల్లలతో తన నివాసాన్ని ఆర్‌అండ్‌బీ సమీపంలోని ఒక అపార్టుమెంట్‌కు మార్చాడు. మత్తుపదార్థాల వినియోగం ఆపేసినప్పటికీ తనకున్న పాతపరిచయాల ద్వారా గంజాయి, మత్తు ఇంజక్షన్లను తీసుకువచ్చి నగరంలో పలువురికి విక్రయించడం మొదలుపెట్టాడు. దీనిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సమాచారం అందడంతో శుక్రవారం నిఘా పెట్టి పెందుర్తి రాజు తన ఇంట్లోకి వెళుతున్నప్పుడు ఆకస్మికంగా దాడి చేశారు. ఆ సమయంలో ఇంట్లో నాలుగు కిలోలు గంజాయి, మత్తుకలిగించే పెంటాజోసిన్ ఇంక్షన్లు 900 లభ్యమయ్యాయి. తదుపరి చర్యలు నిమిత్తం నిందితుడితోపాటు సీజ్ చేసిన గంజాయి, మత్తు ఇంజక్షన్లను ఎయిర్‌పోర్టు పోలీసులకు అప్పగించారు.తిరుపతి, చర్లపల్లి ప్రత్యేక రైళ్లు కొనసాగింపు సెప్టెంబరు నెలాఖరు వరకూ నడపనున్నట్టు అధికారుల వెల్లడి రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని విశాఖ-తిరుపతి, విశాఖ-చర్లపల్లి మధ్య రాకపోకలు సాగిస్తున్న ప్రత్యేక వారాంతపు రైళ్లను సెప్టెంబరు నెలాఖరు వరకూ నడపాలని నిర్ణయించినట్టు విశాఖపట్నం సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. విశాఖ-తిరుపతి (08547) ప్రత్యేక రైలు ఈ నెల 6 నుంచి సెప్టెంబరు 24 వరకు ప్రతి బుధవారం రాత్రి 7 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9.15 గంటలకు తిరుపతి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి-విశాఖ (08578) ప్రత్యేక రైలు ఈ నెల 7 నుంచి సెప్టెంబరు 25 వరకు ప్రతి గురువారం రాత్రి 9.50 గంటలకు తిరుపతిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 11.30 గంటలకు విశాఖ చేరుతుంది.విశాఖ-చర్లపల్లి (08579) ప్రత్యేక రైలు ఈ నెల 8 నుంచి సెప్టెంబరు 26 వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో చర్లపల్లి-విశాఖ (08580) ప్రత్యేక రైలు ఈ నెల 9 నుంచి సెప్టెంబరు 27 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు చర్లపల్లిలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 7 గంటలకు విశాఖ చేరుతుంది.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**పత్తికొండ-నవభూమి:-** రైతు సంక్షేమ మే ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగు తోందని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. శనివారం చక్కరాళ్ల గ్రామంలో 'అన్నదాత సుఖీభవ' రైతులతో సమావేశం నిర్వహించారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని అందుకే వారికి అండగా నిలిచామన్నారు. రైతులకు రెండు విడతల్లో రూ.20లు ఇస్తున్నా మని, మొదటివిడతగా రూ.7వేలు రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేసిందన్నారు. నియోజకవర్గ పరిదిలో 54,774 మంది రైతులకు రూ 37.83 కోట్లు జమ చేశామన్నారు. అనంతరం రైతులకు డ్రోన్లను పంపిణీ చేశారు. ఆర్డీవో భరత్‌నాయక్, ఏడీఏ మోహన్ విజయకుమార్, ఏవో వెంకటరాముడు, ఆర్ఐ స్వామి, టీడీపీ నాయకులు సాంబశివారెడ్డి, ఎంపీటీసీ రాజు, సింగిల్‌విండ్ అధ్యక్షుడు రంగప్ప, నాయకులు, రామానాయుడు, తిమ్మరాజు, డాన్, రాంపల్లి రంగప్ప, బిజేపి నాయకుడు గోవర్ధన్ ఉన్నారు.అన్నదాత సుఖీభవతో రైతుకు ఆసరా ఆలూరు: 'అన్నదాత సుఖీభవతో' రైతులు ఆసరా లభించిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామలను సీఎం చంద్రబాబు నెరవేరుస్తున్నారని జిలా సహకార బ్యాంకు కేంద్ర చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ కార్యాల యం వద్ద ఏడీఏ చెంగలరాయుడు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. తహసీల్దార్ శోభాసువర్ణమ్మ, ఏవో వెంకటేశ్వరగౌడ్, ఏబీసీ డీసీ అద్యక్షుడు నగరడోణ కిష్టప్ప, మాజీ జడ్పీటీసీ మీనాక్షినాయుడు, అశోక్, సుధాకర్ ఉన్నారు.తుగ్గలి: రాష్ట్రంలో రైతులు అభివృద్ది చెందుతున్నట్లు టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, బత్తిన వెంకట్రాముడు, మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి అన్నారు. శనివారం వ్యవసాయ కార్యాల యంలో అన్నదాత సుఖీభవ అమలు చేసినందుకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబుకు క్షీరాభిషేకం అన్నారు. ఏఈవోలు లక్ష్మినారా యణ, బాల సరస్వతి, తిరుపాల్ నాయుడు, చంద్రశేఖర్ యాదవ్, వెంకటస్వామి ఉన్నారు.ఆలూరు: సీఎం చంద్రబాబు రైతుకు మేలు చేశారని టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్, కామినహాల్ రమేష్ అన్నారు. రైతులకు అమలు చేయడంతో శనివారం సాయంత్రం పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ కూడలి వద్ద ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఏబీసీ అధ్యక్షుడు నగరడోణ కిష్టప్ప, కన్వీనర్ అశోక్, సర్పంచ్ నాగరాజు, రఘుప్రసాద్‌రెడ్డి ఉన్నారు.హాలహర్వి: మండల కేంద్రంలో భారీ బహిరంగ సభలో ఏర్పాటు చేశారు. సీఎం చ్రరందబాబు చ్రితపటానికి క్షీరాభిషేకం చేశారు. సర్పంచ్ మల్లికార్జున, యువనేత రఘుప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్, తిప్పేస్వామి, కురువ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.ఆస్పరి: మండలంలో 14,503 మంది రైతులకు రూ.9.9 కోట్లతో ఒక్కో రైతుకు రూ.7 వేలు చొపున నగదు ఖాతాల్లో జమ అయ్యింది. సొసైటీ మాజీ చైర్మన్ నౌనేపాటిచౌదరి, రవిప్రకాష్‌రెడ్డి సీఎం చంద్రబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.ఎంపీటీసీ రహమతుల్లా, మేకల రంగనాథ్, యుగంధర్, వీరేష్ ఉన్నారు.



# బేకరీల్లోనూ అదే సీన్

**విశాఖపట్నం, నవభూమి:-** స్వీట్లు, కేకులు బాగా తింటున్నారా?, తరచూ బేకరీ ఐటమ్స్ కొనుగోలు చేస్తున్నారా?...అయితే మీరు ఆరోగ్యం గురించి ఒక ఆలోచించుకోవాల్సిందే. ఎందుకంటే నగర పరిధిలో స్వీట్లు, బేకరీల్లో విక్రయించే ఉత్పత్తుల్లో ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలు, రంగులను అధిక మోతాదులో వినియోగిస్తున్నట్టు ఆహార భద్రత, ప్రమాణాల శాఖ అధికారులు నిర్వహించిన దాడుల్లో బయటపడింది. తూనికలు, కొలతల శాఖ అధికారులతో కలిసి 20 బృందాలుగా ఏర్పడి ఈ తనిఖీలు నిర్వహించారు. దాదాపు 90 శాతం దుకాణాల్లో అత్యంత దారుణమైన వాతావరణంలో ఉత్పత్తులను తయారు చేస్తున్నట్టు గుర్తించారు. కొంతమంది రోజుల తరబడి నిల్వ ఉంచిన స్వీట్లు, కేకులు, ఇతర బేకరీ పదార్థాలను నిల్వ ఉంచి విక్రయిస్తున్నట్టు గుర్తించారు. హెూటళ్లు, రెస్టారెంట్లలో శుక్రవారం తనిఖీలు చేపట్టిన అధికారులు శనివారం స్వీట్స్ దుకాణాలు, బేకరీల్లో సోదాలు చేశారు. స్వీట్లు, కేకులతోపాటు కొన్నిరకాల బేకరీ ఉత్పత్తుల తయారీలో ఆరోగ్యానికి హాని కలిగించే రసాయనాలను అధిక మోతాదులో వినియోగిస్తున్నట్టు ఈ సందర్భంగా అధికారులు గుర్తించారు. అలాగే గడువు తీరిన రంగులను ఉపయోగిస్తున్నట్టు తేల్చారు. ముఖ్యంగా రామ్‌నగర్‌లోని బేకరీ డెన్, తగరపువలసలోని దేవీ స్వీట్స్, మద్రిపాలెంలోని రెడ్ వాల్వెట్, మద్దిలపాలెంలోని ఎస్ఎస్ఎన్ బేకరీ, ఎన్ఎస్‌టీఎల్ గేటు వద్ద గల పేస్ట్రీ చెఫ్ షాపుల్లో గడువు తీరిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నట్టు గుర్తించారు. కొన్నిచోట్ల రెండు, మూడేళ్ల కిందట గడువు తీరిన వస్తువులను కూడా వినియోగిస్తున్నారు. ఎస్ఎస్ఎన్ బేకరీలో ఇలాంటి రంగుల సీసాలను పది వరకూ సీజ్ చేశారు. దయారం స్వీట్స్‌లో ఫంగస్ పట్టి, పాడైన బాదంపప్పును గుర్తించారు. సుమారు 60 ప్యాకెట్లు ఇలా కనిపించాయి. ఈ దుకాణంలో ఆహార పదార్థాల తయారీకి వినియోగించిన కొన్నిరకాల వస్తువుల గడువు కూడా ముగిసినట్టు గుర్తించారు. సీతమ్మధారలోని సాయిలక్ష్మీ స్వీట్స్, సీతంపేట అయ్యంగార్ బేకరీ, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద చందు స్వీట్స్, కిసాన్ బేకరీలో నాణ్యత తక్కువగా ఉన్న బిస్కెట్లు విక్రయిస్తున్నట్టు నిర్ధారించారు. రోజుల తరబడి నిల్వ ఉంచిన బాదంపాలు విక్రయిస్తున్నారు.గడువు తీరినా విక్రయాలు..అనేక దుకాణాల్లో బిస్కెట్ ప్యాకెట్లు, బ్రెడ్స్, కేక్స్, స్వీట్స్ తయారీకి వినియోగించే పదార్థాల గడువు తీరినట్టు అధికారుల తనిఖీల్లో తేలింది. అలాగే, ప్యాకేజీ నిబంధనల ప్రకారం వివరాలు లేని వస్తువులను గుర్తించారు. గడువు దాటి నెలలు, వారాలు గడిచిన ప్యాకెట్లను సీజ్ చేసిన అధికారులు ఆయా దుకాణదారులపై కేసులు నమోదు చేశారు. ప్యాకేజీ



నిబంధనలు పాటించని షాపులపై 16 కేసులను అధికారులు నమోదుచేశారు. మొత్తం 39 రకాల పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపారు. ఆహార భద్రత, ప్రమాణాల శాఖ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఎన్.పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో తూనికలు, కొలతల శాఖ డిప్యూటీ కంట్రోలర్ థామస్ రవికుమార్, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్లు జీఏబీ నందాజీ, చక్రవర్తితోపాటు వివిధ శాఖలకు చెందిన 40 మంది అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.తనిఖీలు చేపట్టిన దుకాణాలివే...అధికారులు తనిఖీలు నిర్వహించిన దుకాణాల్లో ప్రముఖ బేకరీ, స్వీట్ దుకాణాలు ఉన్నాయి. వాటిల్లో కూడా అధ్వాన పరిస్థితులు ఉండడం అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఫ్రెష్ చాయిస్, బేకరీ కేస్టలీ, మణికంఠ బేకరీ అండ్ స్వీట్స్ (బేకర్స్ డెన్), సిరిపురంలోని ఫుడ్ ఎక్స్, స్వీట్ ఇండియా, రామ్‌నగర్‌లోని లడ్డూ గోపాల్, శ్యామల డ్రై ఫ్రూట్స్, మద్దిలపాలెంలోని ఎస్ఎస్ఎన్ బేకరీ, క్రౌన్ బేకరీ, దయారం స్వీట్స్, శార్వాణీ స్వీట్స్, ఇసుకతోటలోని స్వగృహ స్వీట్స్, ఆర్టీసీ కాంప్లెక్స్ దగ్గరలోని చందు స్వీట్స్, ద్వారకానగర్‌లోని గృహప్రియ, మద్రిపాలెంలోని రెడ్‌వాల్వెట్, రైల్వే స్టేషన్ రోడ్డులోని బేకరీ ఎట్ మద్రిపాలెం, మద్రిపాలెంలోని అయ్యంగార్ బేకరీ, పేస్ట్రీ చెఫ్, పెందుర్తిలోని అంబికా స్వీట్స్, సాయిరామ్, సుజాతనగర్‌లోని గోదావరి, ఎన్ఏడీలోని చందు స్వీట్స్, రుచి, రెడ్ చెర్రీ బేకరీ, ఫోర్ సీజన్, ఫ్రెండ్ బేకరీ, మోహన్ స్వీట్స్, గృహ ప్రియ స్వీట్స్, శివరామ్ స్వీట్స్, బెంగళూరు అయ్యంగార్ బేకరీ, తగరపువలసలోని దేవి స్వీట్స్, మణికంఠ స్వీట్స్, పీఎంపాలెం డబుల్ రోడ్డులోని స్వీట్స్ షాప్ 1, 22, కొమ్మాదిలోని టీఎఫ్‌సీ బేకరీ, మిథులాపురి కాలనీలోని అయ్యంగార్ బేకరీ, మధురవాడలోని రెడ్ వాల్వెట్, బి ట్రీట్స్, ఎండాడలోని శ్యామల డ్రై ఫ్రూట్స్ దుకాణాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు.

## ఉచిత ప్రయాణానికి సన్నద్ధం



**చిత్తూరు నవభూమి:-** ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన మరో ప్రధాన హామీని నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు ముమ్మరం చేసింది. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చ జెండా ఊపిన నేపథ్యంలో అధికారులు ఆగమేఘాలపై ఏర్పాట్లు చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలోని 5 డిపోల్లో మౌలిక వసతుల కల్పన, మహిళల ప్రయాణానికి ఆనుగుణంగా బస్సుల్లో మార్పులు, అవసరమైన అదనపు సౌకర్యాలు కల్పిస్తున్నారు. దీనిపై ఇటీవల విజయవాడలో ఆర్టీసీ జిల్లా అధికారులతో ఎండీ సమావేశం కూడా నిర్వహించారు.బస్సులకు మరమ్మతులు ఉచిత ప్రయాణం ప్రవేశపెట్టిన కర్ణాటక, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ముందస్తు సన్నద్ధత లేక మహిళలు నరకం చూశారు. ఈ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇక్కడ అన్ని విధాలా సిద్ధమవుతున్నారు. చిరిగిన సీట్లు, పగిలిన కిటికీలకు మరమ్మతులు చేస్తున్నారు. రంగులు వేసి బస్సుల కండీషన్ చెక్ చేసి సమస్యలుంటే పరిష్కరిస్తున్నారు. పూర్తిగా గుల్లయిన బస్సుల బాడీలు మార్చేస్తున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 18 బస్సుల బాడీలు మార్చారు. ఇంకా కొన్నిటిపై కసరత్తు చేస్తున్నారు. ఇవి కాకుండా 24 బస్సుల్లో 3ం2 గా ఉన్న సీట్ల స్థానంలో 2ం2 చేసి ఎక్కువమందికి సదుపాయం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళల తాకిడి ఎక్కువగా ఉండే ఉదయం 8-11గంటల మధ్య, సాయంత్రం 4-7 గంటల మధ్య సర్వీసులు పెంచాలన్న అంశంపై కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణిస్తున్న మహిళల సంఖ్య రెండు రెట్లు పెరిగినా ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.24 బడి బస్సులు రోజంతా నడిపే ఏర్పాట్లు జిల్లాలో విద్యార్థుల కోసమే ప్రత్యేకంగా 24 బస్సులు ఉదయం, సాయంత్రం మాత్రమే నడిపేవారు. ఉచిత ప్రయాణం మొదలైతే ఈ బస్సులను రోజంతా ప్రయాణికులను చేరవేసేందుకు నడపనున్నారు. ఉచితాన్ని అమలు చేస్తే 50 శాతం అదనంగా మహిళలు ప్రయాణించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఇందుకు అనుగుణంగా అన్ని బస్సుల పరిస్థితిని పరిశీలించి అవసరమైన మరమ్మతులు పూర్తి చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.